శిశు మరణాలు లేకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులదే

- హాస్టల్ విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

మర్రిగూడ(నాంపల్లి), మార్చి 21 : ప్రభుత్వ దవాఖానల్లో శిశు మరణాలు జరుగకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత వైద్యులదేనని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, కేజీబీవీని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో సిబ్బంది, ఓపీ రిజిస్టర్, ఈడీడీఏఎన్‌సీతో పాటు అన్ని రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకొని వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, బాలికలకు రక్తహీనతను అధిగమించేందుకు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఆస్పత్రికి అవసరమైన ఆటోక్లేవ్, ఫీటర్ డాప్లర్, సర్జికల్ పరికరాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక కేజీబీవీని తనిఖీ చేసి వంట, తరగతి గదులు, డైనింగ్ హాల్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలడిగి జవాబులు రాబట్టారు. ఆమె వెంట తాసీల్దార్ దేవాసింగ్, ఎంపీడీఓ రామకృష్ణ శర్మ, మండల వైద్యాధికారి డా.భవాని, ఎంపీఓ ఝాన్సి తదితరులున్నారు.

నాంపల్లి కేజీబీవీలో బాలికలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాగునీటికి రూ.5.10కోట్లు

నల్లగొండ : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు బోర్లు, చేతి పంపులు, పైపు లైన్లు, తాగునీటి ట్యాంకుల మరమ్మతులకు గాను జిల్లా వ్యాప్తంగా రూ.5.10కోట్లు విడుదల చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 827గ్రామాల్లో తాగునీటి పనులు చేపట్టేందుకు డీఎంఎఫ్‌టీ నుంచి ఈ నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. దీనికి ఎంపీడీఓలు పూర్తి స్థాయి బాధ్యత తీసుకొని ముందస్తుగా పనుల అంచనాలు పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత ఫొటోలతో సహా బిల్లులు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్.. దీనికి ఎంపీడీఓలదే పూర్తి బాధ్యత అన్నారు.

ఆస్తి పన్ను చెల్లించాలి

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, మార్చి 21: ప్రజలు ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చెందాలంటే ఆస్తి పన్ను, నీటి పన్ను బకాయిలను ఈనెల 31లోగా చెల్లించాలని కోరారు. 15వ ఫైనాన్స్ నిధులు రావాలంటే గతేడాది కాంటే ఈ ఏడాది 10శాతం ఎక్కువగా పన్ను వసూలు చేస్తేనే వస్తాయన్నారు. గతేడాది మిర్యాలగూడలో రూ.9కోట్ల పన్నులు వసూలు చేయగా ఈసారి ఇప్పటివరకు కేవలం రూ.7కోట్లే వసూలయ్యాయన్నారు. పట్టణంలోని దుకాణాలు, థియేటర్లు, హోటళ్లు, కమర్షియల్ బిల్డింగ్స్ యజమానులు వంద మందికి పైగా రూ.3 నుంచి రూ.7లక్షల వరకు ఆస్తి పన్ను బకాయిలు కట్టడం లేదని, వారికి రెడ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పన్ను కట్టని దుకాణాలను సీజ్ చేసి, నీరు, విద్యుత్, శానిటేషన్ సదుపాయాలను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట తాసీల్దార్ హరిబాబు ఉన్నారు.

ఆస్తిపన్ను చెల్లించని మిర్యాలగూడలో ఓ ఫంక్షన్ హాల్‌ను సీజ్ చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

పన్ను చెల్లించని ఆస్తులు సీజ్

మిర్యాలగూడటౌన్ : పట్టణ పరిధిలో ఆస్తి పన్ను మొండి బకాయిలను వసూలు చేయడానికి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తాసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ శుక్రవారం పట్టణంలో పర్యటించారు. పన్ను చెల్లించకుండా కాలయాపన చేస్తున్న యజమానుల ఆస్తులను సీజ్ చేశారు. సబ్ కలెక్టర్ అమిత్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇంకా పదిరోజులే ఉన్నందున రోజుకు రూ.30 లక్షల టార్గెట్ పెట్టుకొని పన్ను వసూలు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కేంద్ర దవాఖానలో సూపరింటెండెంట్ తనిఖీ

నల్లగొండ రూరల్, మార్చి 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ కుమారి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్రతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు దవాఖానలోని సర్జరీ వార్డుల్లో రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె వెంట డాక్టర్ రామచంద్ర, సర్జరీ హెచ్ఓడీ డాక్టర్ అన్వేశ్ ఉన్నారు.

పేషెంట్లతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ అరుణ కుమారి

ఎన్ఎస్పీ ఇన్‌చార్జి ఎస్ఈగా మల్లికార్జునరావు

నందికొండ, మార్చి 21 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీ ఎస్ఈ కార్యాలయంలో ఈఈగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జునరావు ఎన్ఎస్పీ (నాగార్జునసాగర్ ప్రాజెక్ట్) ఇన్‌చార్జి ఎస్ఈగా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌రావు సెలవుపై వెళ్లగా.. ఇన్‌చార్జి బాధ్యతలను మల్లికార్జునరావు స్వీకరించడంతో ఏఈలు, సిబ్బంది అభినందించారు.

ఇన్‌చార్జి ఎస్ఈ మల్లికార్జునరావును అభినందిస్తున్న సిబ్బంది

మహిళల ఆర్థిక పురోభివృద్ధికి చేయూత : ఎంపీడీఓ

శాలిగౌరారం, మార్చి 21 : మహిళలు ఆర్థిక పురోభివృద్ధికి సాధించేందుకు ప్రభుత్వం డీఆర్డీఏ, సెర్ప్ ద్వారా ఆర్థిక చేయూతనందిస్తుందని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో వడ్లకొండ సుగుణమ్మకు స్త్రీనిధి కింద రూ.95వేలు రుణం మంజూరు కాగా.. ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించుకున్న పశువుల పాకను శుక్రవారం ఎంపీడీఓ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఓ జంగమ్మ, ఏపీఎం రాములు, ఈసీ వెంకటాచారి, రవికిరణ్, సత్యనారాయణ, నరేశ్ పాల్గొన్నారు.

ఆలయ భూముల సర్వే వాయిదా

గుర్రంపోడు, మార్చి 21 : మండలంలోని కొప్పోల్‌లో శుక్రవారం ఆలయ భూములకు సర్వే నిర్వహించాల్సి ఉండగా అధికారులు అనూహ్యంగా వాయిదా వేశారు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారుల ఒత్తిడితోనే సర్వే వాయిదా వేశారని, వెంటనే సర్వే చేపట్టాలని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, అసెంబ్లీ సమావేశాలు ముగిసేంత వరకు సర్వే తాత్కాలికంగా వాయిదా వేశామని ఇన్‌చార్జి తాసీల్దార్ షేక్ ఫరీదుద్దీన్ తెలిపారు. ఈ నెల 30 తర్వాత సర్వే చేపడుతామని ఆయన గ్రామస్తులకు తెలిపారు. స్థానిక ఎస్ఐ మధు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అధికారులు సర్వే చేసే విధంగా చూస్తామని గ్రామస్తులు సహరించాలని కోరారు. అనంతరం గ్రామస్తులు త్వరగా సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎంఆర్ఓకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అయితగోని పరమేశ్ గౌడ్, బైరీ బలరాం, లక్ష్మీనారి, నీలం సైదులు, అనిల్, నరసింహ, రవి, నాగరాజు, కుమార్, నెహ్రూ, నగేశ్, శంకర్, రమేశ్, జనార్దన్, మహేశ్, అంజి పాల్గొన్నారు.

శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

తేది: 18.03.2025

టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:24-03-2025 సోమవారం రోజున మ॥గం॥1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2025-2026 (1) సం॥నకు దేవాలయ ప్రాంగణంలో వేలము నిర్వహించబడును. ఆసక్తిగలవారు పాటలో పాల్గొనవలసిందిగా కోరనైనది.

క్ర.సం	వేలము వివరములు	కాల పరిమితి 1 సం॥	డిపాజిట్ డబ్బు	టెండర్ షెడ్యూల్ ధర	రిమార్క్స్
1	తలనీలాలు సేకరణ హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	3,00,000-00	1000-00	పేరిట జారీ చేయబడిన Telangana Grameena Bank నల్లగొండ రామగిరి బ్రాంచి యందు చెల్లుబాటు అయ్యేటట్లు డి.డి. తీయవలెను.
2	వాహనాలకు బొట్టుపెట్టుకొను హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	2,00,000-00	1000-00	
3	కొబ్బరి చిప్పల సేకరణ హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	1,00,000-00	1000-00	
4	చీరలు-వడిబియ్యం సేకరించుకొను హక్కు	తేది:1-04-2025 నుండి తేది:31-03-2026 వరకు	1,00,000-00	1000-00	

నోటు: డిపాజిట్/నగదు డి.డి.లు మాత్రమే స్వీకరించబడును. డి.డిలు కార్యనిర్వహణాధికారి శ్రీ యల్లమ్మ దేవస్థానము, గ్రా॥ దర్వేశిపురం పేరు మీద తీయవలెను.

చీదేటి వెంకట్‌రెడ్డి
చైర్మన్ & ధర్మకర్తల మండలి, సెల్: 9441562155

శ్రీ జిల్లేపల్లి జయరామయ్య
కార్యనిర్వహణాధికారి, సెల్:9951999438

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 90000 10884, 9949609848

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME & SURNAME
I Kakunuri Venkat Reddy, S/o: Nagireddy Kakunuri, R/o: H.No. 5-146H/B, Bus Stand Center, Chinthalapalem Village, Chinthalapalem Mandal, Suryapet District, Telangana State, Pincode: 508246, India, Changed My Name and Surname from Kakunuri Venkata Reddy, S/o: Nagi Reddy Kakunuri, to Kakunuri Venkat Reddy, S/o: Nagireddy Kakunuri. Cell : 9949247738.

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

రోడ్డు ప్రమాదంలో కరెంట్ లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి

కొండమల్లేపల్లి, మార్చి 21 : మండల పరిధిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని శుక్రవారం విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి చెందాడు. బంధువుల తెలిపిన వివరాలు.. మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన నారాయణదాసు శ్రీనయ్య(53) కొండమల్లేపల్లిలోని విద్యుత్ కేంద్రంలో లైన్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం మండల పరిధిలోని కోల్‌ముంతల్ పహాడ్ గేటు సమీపంలో విధులు నిర్వహించుకొని తన బైక్‌పై యూటర్న్ చేస్తుండగా దేవరకొండ నుంచి కొండమల్లేపల్లి వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. దీంతో శ్రీనయ్యకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూమారులున్నారు. ఏఈ దేవుజీనాయక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

గోవధ చేసే వారిపై కేసు నమోదు

చిట్యాల, మార్చి 21 : పశువులు, గోవులను వధించి మాంసం విక్రయించే వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ధర్మ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని ఉరుమడ్లకు వెళ్లే దారిలో గో వధ జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు చేశారు. అక్కడ చిట్యాలకు చెందిన ఎండీ షరీఫ్, ఎండీ సమీయొద్దీన్, కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన ఎండీ సుల్తాన్ గోవధకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి అక్రమంగా నిర్బంధించిన 20 పశువులను స్వాధీనం చేసుకోగా.. అందులో ఏడు ఆవులు, 9 దూడలు, మూడు ఎడ్లు, ఒక గేదె ఉన్నట్లుగా పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న పశువులను చండూరు గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు : సీఐ నర్సింహులు

చందంపేట(దేవరకొండ), మార్చి 21 : తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని దేవరకొండ సీఐ నర్సింహులు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. మైనర్లు ట్రిపుల్ రైడింగ్, భారీ శబ్దాలు చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు ఫిర్యాదు వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాలకు మైనర్లు కారణమైతే తల్లిదండ్రులను కూడా బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.

విశ్రాంత ఉద్యోగులకు పతకాలు

మిర్యాలగూడటౌన్, మార్చి 21 : తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కోదాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పట్టణ వాసులు ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. వాకింగ్ రేసులో రిటైర్డ్ హెచ్ఎం పిచ్చిరెడ్డికి రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానం, చెస్‌లో రిటైర్డ్ టీచర్ వెంకట్‌రెడ్డికి 3వ స్థానం నిలిచి యువతకు ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బంటు శేషు, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో మత విద్వేషాల పోస్టులపై నిఘా : ఎస్పీ

నల్లగొండ రూరల్/నల్లగొండ సిటీ, మార్చి 21 : రానున్న ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టే వారిపై మానిటరింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, యూట్యూబ్ వంటి వాటిని వేదికగా చేసుకొని ఇతర కులాలు, మతాల పట్ల అనుచిత వ్యాఖ్యలు, విద్వేష పూరిత పోస్టులు, ప్రసంగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోస్టులను షేర్ చేసినా కూడా స్థానిక పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

ఎంజీయూలో ఫిజిక్స్ ల్యాబ్ ప్రారంభం

నల్లగొండ, మార్చి 21 : మహాత్మా గాంధీ యూనివర్సిటీలో భౌతిక శాస్త్ర పరిశోధన ప్రయోగశాలను శుక్రవారం వీసీ ప్రొఫెసర్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిక్స్‌లో మెరుగైన పరిశోధనలను అభివృద్ధి చేసేందుకే ప్రయోగశాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అల్వాల రవి, ప్రిన్సిపాల్ ప్రేమ్ సాగర్, వసంత పాల్గొన్నారు.

భౌతికశాస్త్ర ప్రయోగశాల ప్రారంభం అనంతరం అధ్యాపకులతో వీసీ

జడ్పీలో కారుణ్య నియామకాలు

నల్లగొండ, మార్చి 21 : కారుణ్య నియామకాల ద్వారా జిల్లాలోని పలు శాఖల్లో ఉద్యోగాలు కల్పిస్తూ స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర్వులు అందిన వారందరూ పలు శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా నియామకమైనట్లు తెలిపారు. వారికి సర్వీస్ రూల్స్, కార్యాలయ బాధ్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఉద్యోగుల సంఘం నేత కొప్పు రాంబాబు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన ఉద్యోగులకు విధి విధానాలు వివరిస్తున్న సీఈఓ

నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు : ఎంపీఓ జయలలిత

వేములపల్లి, మార్చి 21 : గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ జయలలిత అన్నారు. మండలంలోని ఆమనగల్లు జీపీ నిధులు దుర్వినియోగమయ్యాయని గ్రామ ప్రజలు గతంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. డీఎల్పీఓ ఆదేశాల మేరకు ఎంపీఓ జయలలిత శుక్రవారం ఆమనగల్లు పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులు, నిధుల దుర్వినియోగం నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీఓ జయలలిత

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దవూర వాసి

పెద్దవూర, మార్చి 21 : ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని పులిచెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న కూతాటి మురళి ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖోఖో ఫైనల్ సెలెక్షన్స్‌లో నల్లగొండ జిల్లా జట్టు తరుపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు న్యూఢిల్లీలోని వినయ్‌మార్గ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో జాతీయ స్థాయి పురుషుల ఖోఖో జట్టులో ఆయన పాల్గొననున్నారు.

కూతాటి మురళి

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా అరుణ

చిట్యాల, మార్చి 21 : ఉత్తమ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిగా చిట్యాలలోని సంతోశ్‌నగర్ అంగన్‌వాడీ టీచర్ దాడి అరుణ ఎంపికయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు ఆమెకు డీడబ్ల్యూఓ కృష్ణవేణి అవార్డు అందించారు. అరుణకు అవార్డు రావడం పట్ల అంగన్‌వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేశారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి

- జిల్లా వ్యాప్తంగా పీహెచ్‌సీల ఎదుట నిరసన..
- వైద్యాధికారులకు వినతిపత్రాలు

కట్టంగూర్, మార్చి 21 : ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కట్టంగూర్ పీహెచ్‌సీ ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ వైద్యాధికారి శ్వేతకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల మం డల అధ్యక్షుడేచౌగోని ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు జానకి, శోభ, పుష్పాంజలి, రేణుక, పద్మావతి, సునీత, జ్యోతి, మంగమ్మ, పార్వతమ్మ, సుజాత పాల్గొన్నారు.

కట్టంగూర్ : పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

వేములపల్లి : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా చేసి, దవాఖాన వైద్యుడికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కోడిరెక్క వెంకన్న, వడ్డెగాని సైదులు, అయితగాని విష్ణు, ఆశాలు రాధిక, లక్ష్మి, రజిత, సుజాత, నాగమ్మ, నాగమణి, జయమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

దామరచర్ల /మర్రిగూడ: దామరచర్ల మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మండలం పీహెచ్‌సీ ఎదుట ఆశకార్యకర్తలు ధర్నా చేశారు. అనంతరం డాక్టర్ నగేశ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు సుభాని, కమిటీ సభ్యురాలు జయ్యమ్మ, జయ, పద్మ, కమిత, గౌసియ, శ్రీదేవి, సుజాత, రమణ కుమారి పాల్గొన్నారు. మర్రిగూడ మండలంలోని స్థానిక పీహెచ్‌సీ ఎదుట ఆశ వర్కర్లు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వైద్యాధికారి శాలినికి వినతి పత్రం ఇచ్చారు. సీఐటీయూ మండల కమిటీ సభ్యుడు రామలింగాచారి, మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, పల్లె కౌసల్య, పానుగోటి సునీత, దుర్గమ్మ, అనిత, ధనమ్మ పాల్గొన్నారు.

మునుగోడు / చిట్యాల : మునుగోడు మండలంలో సీఐటీయూ ఆశ యూనియన్ అ ధ్యక్షురాలు వనం నిర్మల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైద్యాధికారికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు మమత, పద్మ, పుష్పమ్మ, కవిత, ధనలక్ష్మి, సైదమ్మ, గంగ, జ్యోతి, మమత, నాగమణి, కమలమ్మ పాల్గొన్నారు. చిట్యాల మండలంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు గంగుల జయమ్మ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేశారు. బీజేపీ నాయకుడు అశోక్, పోశబోయిన సైదమ్మ, పుష్పలత, బాగ్యమ్మ పాల్గొన్నారు.

నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని లైన్‌వాడి, మాన్యంచల్క, పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ల వద్ద ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, సౌజన్య, వజ్రమ్మ, సువర్ణ, ప్రేమలత, వీరభద్రమ్మ పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : సీఐటీయూ కనగల్ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి ఆధ్వర్యంలో మండల పీహెచ్‌సీ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ రామకృష్ణకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కట్ట స్వర్ణ, హేమలత, స్వప్న, ముత్యాలమ్మ, రాధ కవిత ఉన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, మార్చి 21 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లో ఆయన నివాసంలో శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నార్కట్‌పల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం గురించి చర్చించినట్లు చిరుమర్తి పేర్కొన్నారు.

హరీశ్‌రావుతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి : అదనపు కలెక్టర్

నల్లగొండ, మార్చి 21 : యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల కోసం ఏర్పాటు చేసే కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఉదయాదిత్య భవన్‌లో పీఏసీఎస్ సీఈఓలు, చైర్మన్లతో ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లోనూ ధాన్యానికి రూ.500బోనస్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకాల కోసం ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం విక్రయించిన 48గంటల్లో డబ్బు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, డీసీఓ పత్యా నాయక్, సివిల్ సప్లయ్ డీఎం హరీశ్, మార్కెటింగ్ అధికారి చాయాదేవి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగ విస్మరణ సరికాదు : బీఆర్ఎస్వీ

నల్లగొండ, మార్చి 21 : బడెట్‌లో విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీను అన్నారు. బడ్జెట్‌లో కేవలం 7.53శాతం నిధులే కేటాయించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం అసెంబ్లీ ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా నల్లగొండ నుంచి వెళ్లిన బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి షహనాజ్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కట్టా శ్రీను మాట్లాడుతూ ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో రూ.8వేల కోట్లు రావాల్సి ఉండగా వాటిని విడుదల చేయకుండా 7శాతం మాత్రమే నిధులు కేటాయించడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యను పూర్తి స్థాయిలో గాలికి వదిలేసిందని మండి పడ్డారు.

హైదరాబాద్‌లో బీఆర్ఎస్వీ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

సమస్యలు పరిష్కరించాలంటే అరెస్టు చేస్తారా?

- వివిధ సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నార్కట్‌పల్లి, మార్చి 21 : రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ హమాలీ, సెక్యూరిటీ గార్డులు తదితర అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మహాధర్నాకు వెళ్తుండగా అక్రమంగా అరెస్టు చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న విమర్శించారు.

శాలిగౌరారం : హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ట్రాన్స్‌పోర్టు కార్మికులు చేపడుతున్న ధర్నాకు శాలిగౌరారం మండల సీపీఎం నాయకులు వెళ్లకుండా ముందస్తుగా శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు.

కేతేపల్లి /మర్రిగూడ : కేతేపల్లి మండలంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆదిమళ్ల సుధీర్‌ను అరెస్టు చేశారు. మర్రిగూడ మండలంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సీఐటీయూ స్థానిక నేతలు వెళ్లకుండా పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నిడమనూరు పోలీసుల అదుపులో మత్స్య సహకార సంఘం నాయకులు

మత్స్యకార్మిక నేతల అరెస్ట్

నిడమనూరు/హాలియా/త్రిపురారం : మత్స్యకార్మికుల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో నిడమనూరులోని ఆయా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కోట్ల సైదయ్య, వైస్ చైర్మన్ గుండు నర్సింహ, కార్యదర్శి మంగినపల్లి మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ మర్రి శ్రీను ఉన్నారు. హాలియాలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీనును ముందస్తుగా అరెస్టు చేశారు. త్రిపురారం మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన సీఐటీయూ నాయుడు పోలె సాంబయ్యను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ముదిరాజ్‌ల అరెస్టు

గుర్రంపోడు : అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరు బలరాములు ముదిరాజ్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, మార్చి 21 : ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల పరిధిలోని ఇనుపాముల ఆవాస గ్రామమైన రాయపురం గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, కాంగ్రెస్ నాయకులున్నారు.

'పది' విద్యార్థులకు ఉచిత రవాణా

మిర్యాలగూడ రూరల్, మార్చి 21 : పట్టణానికి చెందిన కేవీఆర్ ఫౌండేషన్ 10వ తగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించింది. మండలం పరిధిలోని బి.అన్నారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు దామరచర్ల మండలం కొండ్రపోల్ హైస్కూల్‌లో పరీక్ష కేంద్రం పడింది. మారుమూల గ్రామం కావడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన కాతోజు వినోద్‌కుమార్ తన ఫౌండేషన్ ద్వారా ప్రైవేట్ వాహనంలో విద్యార్థులను పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లి పరీక్ష ముగియగానే గ్రామానికి తీసుకొస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులకు అల్పాహారం కూడా అందిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబటి వీరారెడి, గాయకుడు నకరేకంటి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నకిరేకల్, మార్చి 21 : పట్టణంలో శుక్రవారం ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపిన వివరాలు.. బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్‌సాగీర్ (69) తన కుమార్తె, అల్లుడితో కలిసి గత ఐదేళ్లుగా నకిరేకల్ బైపాస్‌లోని పద్మానగర్ జంక్షన్ వద్ద పంచర్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. రోజువారీ పనుల్లో భాగంగా శుక్రవారం ఇంటి నుంచి పంచర్ షాపునకు వెళ్తున్నాడు. బైపాస్ జంక్షన్ దాటుతున్న క్రమంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సాగీర్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కుమార్తె మసరత్ పర్వీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పట్టణాల్లో ఉపాధి హామీని అమలు చేయాలి : సత్తయ్య

నల్లగొండ, మార్చి 21 : పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదీన ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించే దర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని అర్జాల బావి, అంబేద్కర్ నగర్, చర్లపల్లి ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సంఘం పట్టణాధ్యక్షుడు పిన్నపురెడ్డి మధసూదన్‌రెడ్డి, గౌరీ దేవి మధసూదన్, మిరియాల శ్రీవాణి, గంజి రాజేశ్, రాపోలు సరస్వతి, రాములు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి : మల్లేశ్

మిర్యాలగూడ, మార్చి 21: స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బావండ్ల పాండు, దేశీరాంనాయక్, సాంబనాయక్, పఠాని శ్రీను, సైదా, జగన్, తరుణ్, పవన్, గని, సైదులు, చందు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి తగ్గిన కేటాయింపులు : చంద్రారెడ్డి

చిట్యాల, మార్చి 21 : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గించి అన్యాయం చేసిందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో శుక్రవారం సీపీఎం, రైతు సంఘాల నాయకులతో కలిసి ఆయన ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, మెట్టు నర్సింహ, మెట్టు పరమేశ్, మల్లేశ్, బాతరాజు లాలు పాల్గొన్నారు.